నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# నిజామాబాద్

బుధవారం 4 అక్టోబర్ 2023
WEDNESDAY, OCTOBER 4, 2023
NIZAMABAD




మోదీ సభకు వెళ్లకుండా చెట్ల కింద సేద తీరుతున్న మహిళలు

## మాటలే.. మూటల్లేవ్

- జనం ఆకాంక్షలను పట్టించుకోని ప్రధాని
- బీదర్ రైల్వేలైన్ ఊసే ఎత్తని మోదీ
- జక్రాన్‌పల్లి ఎయిర్‌పోర్టుపైనా స్పందించని పీఎం
- పసుపుబోర్డు విధివిధానాలూ ప్రకటించని వైనం
- ప్రధాని వరాలు కురిపిస్తారని భావించిన జనం
- ఇందూరు ప్రజల ఆశలు గల్లంతు

IV లో...

# రాముడొస్తున్నాడు

నేడు బాన్సువాడకు ఐటీశాఖ మంత్రి

- రూ.135 కోట్ల విలువైన అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం
- ఏర్పాట్లను పర్యవేక్షించిన స్పీకర్ పోచారం
- గులాబీమయమైన పట్టణం
- 50 వేల మందితో బహిరంగ సభ





**ఐటీ, పురపాలక** శాఖ మంత్రి కేటీఆర్ నేడు (బుధవారం) కామారెడ్డి జిల్లాలో పర్యటించనున్నారు. బాన్సువాడలో రూ.135 కోట్ల విలువైన అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించనున్నారు. రామన్న రాక నేపథ్యంలో భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి మంగళవారం ఏర్పాట్లను పర్యవేక్షించారు. కేటీఆర్‌కు ఘన స్వాగతం పలికేందుకు డీసీసీబీ చైర్మన్ భాస్కర్‌రెడ్డి నేతృత్వంలో పార్టీ శ్రేణులు సమాయత్తమయ్యాయి. 50 వేల మందితో భారీ బహిరంగ సభకు ఏర్పాట్లు పూర్తయ్యాయి.

–బాన్సువాడ, అక్టోబర్ 3

వివరాలు 5లో

## గ్రామగ్రామాన తీర్మానాల వెల్లువ

స్పీకర్ పోచారం, ఎమ్మెల్యేలు జీవన్‌రెడ్డి, షిండేకు మద్దతుగా కుల సంఘాల తీర్మానాలు

IV లో...

## తీజ్ భవనాలు 'బాల్కొండ'కే ఫస్ట్

**బాల్కొండ** నియోజకవర్గానికే తొలిసారిగా తీజ్‌భవనాలు మంజూరు చేసినట్లు మంత్రులు ప్రశాంత్‌రెడ్డి, సత్యవతి రాథోడ్ తెలిపారు. మంగళవారం భీమ్‌గల్‌లో జరిగిన కార్యక్రమంలో నియోజకవర్గ వ్యాప్తంగా మంజూరైన తీజ్, బంజారా భవనాలకు నిధుల ప్రొసీడింగ్ కాపీలను గిరిజనులకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ.. గిరిజనులకు పెద్దపీట వేసిన ఘనత కేసీఆర్‌దేనని, మాయమాటలు నమ్మి మోసపోకుండా అభివృద్ధి చేసే వారికే పట్టం కట్టాలని పిలుపునిచ్చారు.

–భీమ్‌గల్, అక్టోబర్ 3

వివరాలు 4లో



గిరిజనులతో కలిసి నృత్యం చేస్తున్న మంత్రులు ప్రశాంత్‌రెడ్డి, సత్యవతి రాథోడ్

- తండాలను జీపీలుగా మార్చిన ఘనత కేసీఆర్‌దే
- కాంగ్రెస్, బీజేపీ మాటలు నమ్మి మోసపోవద్దు
- అండగా ఉన్నవారికే మద్దతివ్వండి
- మంత్రులు వేముల, సత్యవతి రాథోడ్
- భీమ్‌గల్‌లో అభివృద్ధి పనులు ప్రారంభం

## కాంగ్రెస్, బీజేపీలను తరిమికొట్టాలి

- ఆర్మూర్ అభివృద్ధిలో ఈ రెండు పార్టీల పాత్ర నయా పైసా లేదు
- ఇంత ప్రగతి కేసీఆర్ పుణ్యమే
- ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి

వివరాలు 8 లో...

